ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.05.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2026-27 ఖరీఫ్ సీజన్ కి 14 పంటలకి గానూ కేంద్ర ఆర్థిక వ్యవహారాల కాబినెట్ సంఘం కనీస మద్దతు ధరను ఆమోదించింది.
2. నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ కి సంబంధించి ఈరోజు మహారాష్ట్రలో ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు.
3. బంగారం, వెండి ధరలు ఈరోజు పెరిగాయి.
4. ఐపిఎల్ క్రికెట్లో ఇంకొద్ది సేపట్లో ప్రారంభమయ్యే మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయ్ పూర్ లో తలపడుతుంది.

**REV. CABINET MSP**

మార్కెటింగ్ సీజన్ 2026-27 కు గాను 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర (MSP) పెంపునకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (CCEA) ఆమోదం తెలిపింది. న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం అనంతరం సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... సాగుదారులకు వారి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా చూసేందుకు ప్రభుత్వం ఖరీఫ్ పంటల ఎంఎస్పీని పెంచిందని తెలిపారు.

**బైట్ ... అశ్విని వైష్ణవ్**

ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సుమారు రెండు లక్షల 60 వేల కోట్ల రూపాయల చెల్లింపులు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. 2004-05 నుండి 2013-14 వరకు జరిగిన 4.75 లక్షల కోట్ల రూపాయల చెల్లింపులతో పోలిస్తే, 2014-15 నుండి 2025-26 కాలంలో 14 ఖరీఫ్ పంటలు పండించే రైతులకు చెల్లించిన MSP మొత్తం 18.99 లక్షల కోట్ల రూపాయలని వైష్ణవ్ వివరించారు. అలాగే, 37 వేల 500 కోట్ల రూపాయల ఆర్థిక వ్యయంతో సర్ఫేస్ కోల్ లిగ్నైట్

గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల ప్రోత్సాహక పథకానికి కూడా కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా కేవలం గనుల తవ్వకం నుండే ఏడాదికి 6,300 కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుందని, ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇది ఆత్మనిర్భర్ భారత్ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలకు ఊతమిస్తుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు.

NSD

**REV. CABINET-GASIFICATION**

మార్కెటింగ్ సీజన్ 2026-27 కు గాను ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ... ఈ నిర్ణయం వల్ల దేశంలోని కోట్ల మంది అన్నదాతలకు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు లాభదాయకమైన ధరలు లభిస్తాయని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్‌లో, ఈ నిర్ణయం దేశంలోని రైతుల జీవితాల్లో మరింత శ్రేయస్సును తీసుకువస్తుందని అన్నారు.

NSD

**PM-UAE & EUROPE VISIT:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నుండి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాలలో ఆరు రోజుల పర్యటనను ప్రారంభించనున్నారు. ఈ సాయంత్రం న్యూఢిల్లీలో మీడియాకు వివరాలు వెల్లడిస్తూ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి (పశ్చిమ) సిబి జార్జ్, ఐదు దేశాల పర్యటనలో భాగంగా మొదటి దశలో ప్రధాని మోదీ శుక్రవారం యూఏఈ చేరుకుంటారని, అక్కడ ఆ దేశ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో సమావేశమవుతారని తెలిపారు.

**బైట్ ... సిబి జార్జ్**

పర్యటనలో రెండో దశగా, ప్రధానమంత్రి అదే రోజు నెదర్లాండ్స్ చేరుకుంటారు. 2017 పర్యటన తర్వాత ప్రధాని నెదర్లాండ్స్‌లో పర్యటించడం ఇది రెండోసారి. ఈ పర్యటనలో భాగంగా మోదీ కింగ్ విల్లెం-అలెగ్జాండర్, క్వీన్ మాక్సిమాలను కలుసుకుంటారని ప్రధానమంత్రి రాబ్ జెటెన్‌తో చర్చలు జరుపుతారని సిబీ జార్జ్ తెలిపారు. మూడవ దశలో భాగంగా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్‌కు వెళ్ళి స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్‌సన్‌తో తో ద్వైపాక్షిక

చర్చలు జరుపుతారు. వాణిజ్యం, గ్రీన్ ట్రాన్సిషన్, AI, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, స్టార్టప్‌లు, డిఫెన్స్, స్పేస్, క్లైమేట్ యాక్షన్, ప్రజా సంబంధాల రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తారు. ఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్‌తో కలిసి ఇద్దరు ప్రధానులు 'యూరోపియన్ రౌండ్ టేబుల్ ఫర్ ఇండస్ట్రీ' వేదికను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పర్యటనలో నాలుగో దశగా, 3వ భారత్-నార్డిక్ సమ్మిట్ ద్వైపాక్షిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధానమంత్రి సోమవారం నార్వే చేరుకుంటారు. ప్రధానమంత్రి మోదీకి ఇది తొలి నార్వే పర్యటన కాగా, 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని ఒకరు నార్వేలో పర్యటించడం ఇదే మొదటిసారి. మంగళవారం 3వ భారత్-నార్డిక్ సమ్మిట్ జరుగుతుందని కార్యదర్శి తెలిపారు. పర్యటన చివరి దశలో, ప్రధాని మంగళవారం ఇటలీలో అధికారిక పర్యటన చేపడతారు. ఈ పర్యటనలో మోదీ ఇటలీ అధ్యక్షుడు సెర్గియో మట్టరెల్లాను కలుసుకుని, ప్రధాని జార్జియా మెలోనితో చర్చలు జరుపుతారు. అలాగే, ఎఫ్ఏఓ ప్రధాన కార్యాలయాన్ని కూడా మోదీ సందర్శిస్తారు. 1945 నుండి భారత్ ఈ సంస్థలో వ్యవస్థాపక సభ్య దేశంగా ఉంది.

NSD

**NEET PAPER LEAK - AHILYANAGAR CBI ARREST**:

మహారాష్ట్రలోని, అహిల్యానగర్ జిల్లాలోని రాహురి తహసీల్‌కు చెందిన ఒక వ్యక్తిని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (CBI) అదుపులోకి తీసుకుంది. ధనంజయ్ లోఖండే అనే వ్యక్తిని అహిల్యానగర్ పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయానికి తరలించి, అక్కడ సిబిఐ అధికారులు విచారిస్తున్నారు. ప్రత్యేక సిబిఐ బృందం అహిల్యానగర్‌కు చేరుకుని, స్థానిక పోలీసుల సహాయంతో నిందితుడిని అరెస్టు చేసింది.

NSD

**ASSAM ASSEMBLY-UCC BILL**

అస్సోం ప్రభుత్వం ఈనెల 26వ తేదీన రాష్ట్ర శాసనసభలో ఉమ్మడి పౌర స్మృతి బిల్లును ప్రవేశపెట్టనుంది. కొత్త పదవీకాలంలో జరిగిన మొదటి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రకటించారు. డాక్టర్ శర్మ నిన్ననే వరుసగా రెండోసారి అస్సోం ముఖ్యమంత్రిగా

ప్రమాణ స్వీకారం చేశారు. మే 21 నుండి 26 వరకు అసోం అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరుగుతాయని, ఈ సమయంలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేస్తారని ముఖ్యమంత్రి తెలిపారు. సమావేశాల చివరి రోజున యూసీసీ బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.

NSD

## AIR INDIA-FLIGHTS

ఎయిర్ ఇండియా అంతర్జాతీయ విమానాల సంఖ్యను తగ్గించాలని నిర్ణయించింది, దీనిలో భాగంగా కొన్ని విదేశీ మార్గాల్లో విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది. గగనతల ఆంక్షలు, విమాన ఇంధన ధరలు భారీగా పెరగడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది జూన్ నుండి ఆగస్టు వరకు అంతర్జాతీయ సేవల హేతుబద్ధీకరణ అమలులో ఉంటుందని ఎయిర్ ఇండియా తెలిపింది. ఢిల్లీ-చికాగో, ముంబై-న్యూయార్క్, ఢిల్లీ-షాంఘై, చెన్నై-సింగపూర్, మరో రెండు మార్గాల్లో విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ఎయిర్ ఇండియా పేర్కొంది.

NSD

### GOLD AND SILVER PRICES SURGE

బంగారం, వెండి ధరలు ఈరోజు ఆరు శాతం వరకు భారీగా పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (MCX) ఫ్యూచర్స్ మార్కెట్‌లో, తాజా నివేదికల ప్రకారం జూన్ కాంట్రాక్ట్ బంగారం ధర దాదాపు ఆరు శాతం పెరిగి 10 గ్రాములకు 1 లక్ష 62 వేల 597 రూపాయల వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా, జూలై కాంట్రాక్ట్ వెండి ధర సుమారు 6.4 శాతం పెరిగి కిలోకు 2 లక్షల 96 వేల 821 రూపాయల వద్ద కొనసాగుతోంది. ప్రభుత్వం బంగారం, వెండిపైన సెస్‌తో కలిపి దిగుమతి సుంకాన్ని 6 శాతం నుండి 15 శాతానికి పెంచింది. ప్లాటినంపై కూడా దిగుమతి సుంకాన్ని 6.4 శాతం నుండి 15.4 శాతానికి పెంచారు.

NSD

## WB:

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం బంగాళ దుంపలు, ఉల్లిపాయలు, పండ్లు, కూరగాయలు,

నూనెగింజలు, ఆహార ధాన్యాలు, జంతు ఉత్పత్తులు, ఇతర నిత్యావసర వస్తువుల అంతర్రాష్ట్ర రవాణాపై ఉన్న అన్ని ఆంక్షలను తొలగించింది. గతంలో అధికారంలో ఉన్న టీఎంసీ ప్రభుత్వం ఈ ఆంక్షలను విధించింది. ఈ ఆంక్షల వల్ల బంగాళదుంప రైతులు, ఇతర వర్గాలు భారీ నష్టాలను చవిచూసినట్లు తెలుస్తోంది. అధికారంలోకి రావడానికి ముందే ఈ ఆంక్షలను తొలగిస్తామని బీజేపీ రైతులకు హామీ ఇచ్చింది.

NSD

**SPG**

ప్రత్యేక రక్షణ దళం నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లను యథావిధిగా కొనసాగిస్తూనే, ఇటీవలి స్వదేశీ పర్యటనల సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన కాన్వాయ్ పరిమాణాన్ని గణనీయంగా తగ్గించుకున్నారు. ప్రధాని ఇటీవల గుజరాత్, అసోం రాష్ట్రాల్లో పర్యటించినప్పుడు ఆయన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించే ఈ నిర్ణయం అమలులోకి వచ్చింది.

NSD

**IPL:**

ఐపీఎల్ క్రికెట్‌లో, ఈ సాయంత్రం రాయ్‌పూర్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 07:30 గంటలకు ప్రారంభమవుతుంది. అంతకుముందు, నిన్న రాత్రి అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను 82 పరుగుల తేడాతో ఓడించి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది.

NSD

**REV. CABINET**

The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved increase in Minimum Support Prices (MSP) for 14 Kharif Crops for Marketing Season 2026-27. Addressing media after the Union Cabinet meeting in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the government has increased the MSP of Kharif Crops to ensure remunerative prices to the growers for their produce. He said, for the Kharif season, the estimated payout to the farmers will be two lakh 60 thousand crore rupees.

**ASHWINI KHARIF**

Mr Vaishnaw added that the MSP amount paid to 14 Kharif crops growing famers

during the period 2014-15 to 2025-26 was 18.99 Lakh Crores rupees against the payment of 4.75 Lakh Crore rupees during the period 2004-05 to 2013-14. The Union Cabinet has approved a Scheme for Promotion of Surface Coal and Lignite Gasification Projects with a financial outlay of 37 thousand 500 crore rupees. Mr Vaishnaw said that the scheme will generate revenue of 6,300 crore rupees per year only from mining and will also support Atmanirbhar Bharat and Make in India initiative amid current geopolitical situation.

**SANJIO EP-I 13.05.2026**

**REV. CABINET-GASIFICATION**

The Union Cabinet has approved a Scheme for Promotion of Surface Coal and Lignite Gasification Projects with a financial outlay of 37 thousand 500 crore rupees. Addressing media, Union Information and Broadcasting Minister Ashwini Vaishanw said, the scheme marks a major step towards accelerating India's coal and lignite gasification programme. He said, the scheme aims to incentivize new surface coal and lignite gasification projects for production of syngas and its downstream products, targeting gasification of approximately 75 Million Tonnes of coal and lignite. Mr Vaishnaw said that the expected investment will be of three lakh crore rupees under the scheme.

**(Byte- Ashwini Vaishnaw)**

Mr Vaishnaw said that financial incentive will be provided at a maximum of 20 percent of the cost of Plant and Machinery and selection will be made through a transparent and competitive bidding process, with an evaluation framework benchmarking project cost, coal input, and syngas output. Mr Vaishnaw said that the scheme will generate revenue of 6,300 crore rupees per year only from mining and will also support Atmanirbhar Bharat and Make in India initiative amid current geopolitical situation. He added that the scheme is expected to generate around 50 thousand jobs in coal-bearing regions.

**<><><> ANKIT/PHONE/ANAND/1710**

**SANJIO : PAWAN EP-I 13.05.2026**

**ASSAM ASSEMBLY-UCC BILL**

The Assam Government will introduce the Uniform Civil Code (UCC) Bill in the State Legislative Assembly on 26th of this month. Chief Minister

Himanta Biswa Sarma made the announcement while addressing the media after chairing the first Cabinet meeting of the new term. Dr Sarma took oath as the Assam Chief Minister for his second consecutive term yesterday.

Chief Minister Sarma said a special session of the Assam Assembly will be held from 21st to 26th of May, during which the newly elected MLAs will take oath. He added that the UCC Bill would be tabled on the concluding day of the session. He said the proposed legislation aims to address issues including the legal age of marriage, polygamy, inheritance, and live-in relationships. He clarified that religious practices would remain outside the scope of the Bill. Tribal communities living in both the hill and plain regions of the State will also be exempted from the provisions of the proposed law.

The Chief Minister further informed that the State Cabinet approved the draft Bill during today's meeting. With this move, Assam is set to become the third State, after Uttarakhand and Gujarat, to table a Uniform Civil Code Bill.
<><><>

**RAKESH DOLEY/GUWAHATI/MAIL/1729 HRS**

**PM-UAE & EUROPE VISIT:** Prime Minister Narendra Modi will embark on a six-day visit to United Arab Emirates (UAE), Netherlands, Sweden, Norway, and Italy on Friday. Briefing media in New Delhi this evening, Secretary (West) in Ministry of External Affairs Sibi George informed that on the first leg of his five-nation visit, Mr Modi will reach UAE on Friday, where he will meet the President Sheikh Mohamed bin Zayed Al Nahyan. He said, the two leaders will exchange views on bilateral issues, in particular energy cooperation, as well as regional and international issues of mutual interest. **(BYTE : SIBI GEORGE)** Mr George said, for the second leg of his visit, the Prime Minister will reach Netherlands on the same day. This will be Prime Minister's second visit to the Netherlands after his previous visit in 2017. He said, during the visit, Mr Modi will call on King Willem-Alexander and Queen Máxima and hold talks with Prime Minister Rob Jetten. **(BYTE : SIBI GEORGE)** The Secretary (West) in MEA said, for the third leg of the visit, Mr Modi will travel to Gothenburg, Sweden on Sunday. Mr Modi will hold bilateral talks with his Swedish counterpart Ulf Kristersson to review the entire gamut of bilateral relations and explore new avenues of cooperation to enhance bilateral trade. as well as collaboration in green transition, AI, emerging technologies, startups, resilient supply chains, defence, space, climate action and people-to-people ties. He said, the two Prime Ministers will also address the European Round Table for Industry, a leading pan-European business leaders forum, along with President of the European Commission Ursula von der Leyen. **(BYTE : SIBI GEORGE)** Mr George said, in the fourth leg of his visit, the Prime Minister will reach Norway on

Monday for the 3rd India-Nordic Summit and bilateral engagements. This will be the first visit of Prime Minister Modi to Norway, and will mark the first Prime Ministerial visit from India to Norway in 43 years. He said, the Prime Minister will call on King Harald V and Queen Sonja and hold bilateral talks with his Norwegian counterpart Jonas Gahr Støre. Both Prime Ministers will also address the India-Norway Business and Research Summit. **(BYTE : SIBI GEORGE)**

The Secretay said, the 3rd India-Nordic Summit will take place on Tuesday. Mr Modi will be joined by the Prime Minister of Norway, Jonas Gahr Støre, Prime Minister of Denmark Mette Frederiksen, Prime Minister of Finland Petteri Orpo, Prime Minister of Iceland Kristrún Frostadóttir and Prime Minister of Sweden Ulf Kristersson for the Summit. He said, the Summit will impart a more strategic dimension to India's relationship with the Nordic countries, especially in technology and innovation, green transition and renewable energy, sustainability, blue economy, defence, space and the Arctic. **(BYTE : SIBI GEORGE)** Mr George said, in the final leg of his visit, the Prime Minister will undertake an official visit to Italy on Tuesday. He said, during the visit, Mr Modi will call on the President of Italy Sergio Mattarella and hold talks with Prime Minister Georgia Meloni. PM Modi will also visit the headquarters of the Food and Agriculture Organization FAO. India is a founding member of FAO since 1945.

**(BYTE : SIBI GEORGESANJIO EP-I**
**13.05.2026**

## AIR INDIA-FLIGHTS

Air India has decided to reduce international flights, temporarily suspending services on some overseas routes. The decision has been taken in the wake of airspace curbs, and high jet fuel prices. Air India said, rationalisation of international services will be in place for June to August this year. Air India to temporarily suspend services on Delhi-Chicago, Mumbai-New York, Delhi-Shanghai, Chennai-Singapore, and two other routes.

## <><> Bhupendra/PTI/1558

### GOLD PRICES

Gold and silver prices today witnessed a sharp surge of up to six per cent. In the futures market at the Multi Commodity Exchange, gold for the June contract was trading nearly six per cent higher at 1 lakh 62 thousand 597 rupees per 10 grams, while silver for the July contract was trading around 6.4 per cent higher at 2 lakh 96 thousand 821 rupees per kilogram, according to latest reports. The government has raised the import duty, including cess, on gold and silver from 6 per cent to 15 per cent. The import duty on

platinum has also been increased from 6.4 per cent to 15.4 per cent.

**NEET PAPER LEAK - AHILYANAGAR CBI ARREST**:

In Maharashtra, the Central Bureau of Investigation has detained a man named Dhananjay Lokhande from Rahuri tehsil in Ahilyanagar district of Maharashtra. He was taken to the office of Ahilyanagar's Superintendent of Police, where he is being interrogated by CBI officials. A special CBI team reached Ahilyanagar and arrested the suspect with the help of local police.

**PM - SPG**

Prime Minister Narendra Modi has significantly reduced the size of his convoy during recent domestic visits while retaining all essential security arrangements mandated under the Special Protection Group (SPG) protocols. According to sources, the reduction in the number of vehicles in the Prime Minister's convoy was implemented during his recent visits to Gujarat and Assam.

**WEST BENGAL**

The government of West Bengal has lifted all restrictions on the inter - state movement of potato, onion, fruits, vegetables, oil seeds, food grains, animal products and other essential products. Earlier, restrictions were placed by the erstwhile TMC government. It is learnt huge losses were incurred by the potato farmers and other entities by this restriction. Before coming to power BJP had assured the farmers for the lifting of the restriction. On the other hand, West Bengal decided to hand over the cases related to the teachers recruitment, municipal recruitment and cooperative services recruitment scams to the Central Bureau of Investigation CBI.

**IPL CRICKET**

In IPL Cricket, Royal Challengers Bengaluru will take on Kolkata Knight Riders in Raipur this evening. The match will begin at 07:30 PM Earlier, Gujarat Titans defeated Sunrisers Hyderabad by 82 runs to take the top position in the points table with a compelling all-round show in Ahmedabad last night. Chasing the target of 169 runs, Sunrisers Hyderabad were bundled out for just 86 runs in 14.5 overs.